క్లుప్తంగా

17 నుంచి మహిళా సమాఖ్య రాష్ట్ర మహాసభలు

రామాపురం: నవంబర్ 17, 18, 19తేదీల్లో నంద్యాల్లో నిర్వహించే మహిళా సమాఖ్య రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మధ్రి సుమిత్ర పేర్కొన్నారు. బుధవారం మండలంలో మహిళా సమాఖ్య రాష్ట్ర మహా సభల కరపత్రాలను విడుదలు చేశారు. సమావేశంలో మహిళా సమాఖ్య మండల నాయకురాలు పార్వతి, హరిత, లక్షుమమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కేసు నమోదు చేయాలి

రాయచోటి అర్బన్ : ఏఐఎస్ఎ విద్యార్థి సంఘం నేత లవకుమార్‌ను బెదించి, ఆయన స్కూటర్ టైర్‌కు రంధ్రాలు వేసిన వారిపై పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 27న లక్కిరెడ్డిపల్లె మండలం దేవలంపల్లె ప్రభుత్వ బీసీ బాలుర హాస్టల్ పరిశీలన లవకుమార్ వెళ్లారన్నారు. అక్కడ వర్కర్‌గా పనిచేస్తు న్న ఖాదర్‌బాష లవకుమార్‌పై దాడికి దిగడంతో పాటు అతని స్కూటర్ టైర్లకు రంధ్రాలు పెట్టడం జరిగిందన్నారు. ఐసా నేతలు భాను, మల్లిఖార్జున, సురేష్ పాల్గొన్నారు.

కార్మికుడికి ఆర్థిక సహాయం



మౌలాకు నగదును అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు చంద్ర, ప్రతినిధులు

రాజంపేట రూరల్: అనారోగ్యంతో బాధపడుతున్న భవన నిర్మాణ కార్మికుడికి భవన నిర్మాణ కార్మిక సంఘం తరఫున రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని జిల్లా అధ్యక్షుడు గాలి చంద్ర అందజేశారు. పట్టణంలోని బీఎస్ హాల్ వద్ద ఉన్న మౌల గృహం వద్దకు బుధవారం సంఘం ప్రతినిధులు చేరుకొని నగదును అందజేశారు. సంఘం ప్రతినిధులు కే వెంకటయ్య, కే రమణ, డీ వెంకటసుబ్బయ్య, మహమ్మద్ హుస్సేన్, పీ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప గ్రామోత్సవం

గాలివీడు: అయ్యప్పస్వామి గ్రామోత్సవం గాలివీడు పట్టణంలో మాలధారులు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఆధ్యాత్మిక కేంద్రమైన గండిమడుగు పుణ్యక్షేత్రంలోని ఉమామహేశ్వర స్వామి ఆలయం నుంచి గురుస్వాములు, మాలధారులు అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహంతో గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కన్నెస్వాములు అయ్యప్ప విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామోత్సవంలో అయ్యప్పస్వాములు, గ్రామస్తులు హాజరై అయ్యప్ప భక్తి పాటలు పాడుతూ ముందుకు సాగారు.

వినాయకుడికి సంకటహర పూజలు

రాయచోటిటౌన్ : శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో వెలసిన శ్రీ వినాయకుడికి సంకటహర పూజలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సంకట హర చతుర్థి సందర్భంగా వినాయకుడికి రుద్రాభిషేకం, అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి ఇష్టమైన గరిక, పూలు, బంగారు ఆభరణాలు, పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి భక్తులకు దర్శన ఏర్పాటు చేశారు. ఆలయ పాలక మండలి అధ్యక్షులు పోలంరెడ్డి విజయ, ఆలయ ఈవో డివి రమణారెడ్డిల ఆధ్వర్యంలో ఈ పూజలు నిర్వహించారు.

రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపిక

నందలూరు (రాజంపేట) : మండలంలోని నల్ల తిమ్మాయిగారిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న బి. శ్రావణి అండర్-14 త్రోబాల్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. రమణమ్మ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని నీలకంఠరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అక్టోబర్ 31వ తేది మంగళవారం ఎస్‌జీఎఫ్ అండర్-14 బాలికల విభాగంలోని త్రోబాల్ నందు విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు తమ పాఠశాల విద్యార్థినీ బి శ్రావణీ ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినిని ఫిజికల్ డైరెక్టర్ సరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో ప్రతిభ

రాజంపేట టౌన్: ఇటీవల కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీల్లో ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ క్రీడాకారులు ప్రతిభ కనబరచి పతకాలు సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులను బుధవారం స్థానిక జీఎంసీ కళ్యాణ మండపంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, ఊటుకూరు ఎంపీటీసీ నాగా చంద్రశేఖర్‌రెడ్డి అభినందించారు. ఎస్.కౌశిక్, బీ.కౌశిక్, బాలాజీ రజత పతకాలు, బీ.సాయి పవన్, రెశ్వంత్ కాంస్య పతకాలు సాధించినట్లు టైక్వాండో మాస్టర్ సునీల్ తెలిపారు. వీరు డిసెంబర్‌లో ఒంగోలులో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. భాస్కర్, నరసింహ పాల్గొన్నారు.

అమరజీవి త్యాగం మరువలేనిది

అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగఫలం వల్లే ఈ రోజు తెలుగు రాష్ట్రంలో మనమందరం స్వేచ్ఛగా జీవిస్తున్నామని వక్తలు కొనియాడారు. బుధవారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఆయన అందరికీ ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు.



రాజంపేట టౌన్: పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఆకేపాటి, పోలా



రాజంపేట: మేడాభవన్‌లో అమరజీవి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న రాజంపేట శాసనసభ్యుడు మేడా మల్లికార్జున రెడ్డి

రాజంపేట: అమరజీవి త్యాగఫలం మరువలేనిదని రాజంపేట శాసనసభ్యుడు మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. బుధవారం మేడాభవన్‌లో పొట్టిశ్రీరాముల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరజీవి తన ప్రాణాలు సైతం త్యాగం చేసి సాధించిపెట్టిన ఆంధ్రరాష్ట్రంలో జీవించడం మనందరి అదృష్టమన్నారు. వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనరు కృష్ణారావు యాదవ్, రూరల్ అధ్యక్షుడు బొల్లి నేనిరామ్మోహన్‌నాయుడు, పట్టణజేసీఎస్ కన్వీనరు వడ్డెరమణ, పురపాలక కౌన్సిలర్లు పసుపులేటి సుదాకర్, సనిశెట్టినవీన్, సుబ్రమణ్యం, కూండ్ల రమణారెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు రాము పాల్గొన్నారు.

బెటాలియన్‌లో..

సిద్దవటం: మండలం లోని భాకరాపేట గ్రామ సమీపం లోని ఏపీఎస్‌పీ 11వ బెటాలియన్‌లో బుధవారం ఆంధ్ర ప్రదేశ్ అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెటాలియన్ అడిషనల్ కమాండెంటు కె. ప్రభుకుమార్ జాతీయ జెండాను ఎగురవేసి వందన స్వీకారం చేశారు. అనంతరం ఆయన పొట్టి శ్రీరాములు గారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అసిస్టెంటు కమాండెంట్లు వి. కేశవరెడ్డి, కె. వెంకట్‌రెడ్డి, వి. జయప్రసాద్, ట్రైనింగ్ డీఎస్పీలు, ఆర్‌ఐలు, ట్రైనింగ్ ఆర్‌ఎస్‌ఐలు, ఏఆర్‌ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అమరజీవి త్యాగం అజరామరం

రాజంపేట టౌన్: భాషా ప్రయుక్త రాష్ట్రాల సాధన కోసం అహర్నిశలు కృషి చేసి అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం అజరామరమని జెడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమర్‌నాథ్‌రెడ్డి బుధవారం పట్టణంలోని జౌళిబజారువీధిలో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ సనిశెట్టి నవీన్‌కుమార్, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.ఈశ్వరయ్య, కౌన్సిలర్ వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ జెనుగు కృష్ణారావుయాదవ్, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు గ్రంధే సత్యనారాయణగుప్త, ఏల్చూరి అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

ఆ మహనీయుడి త్యాగఫలమే ..

రాయచోటిటౌన్ : పొట్టి శ్రీరాములు త్యాగఫలంతో నేడు మనం తెలుగు మాట్లాడే వారందరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడ్డామని రాయచోటి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పబ్బిశెట్టి సురేష్‌కుమార్ అన్నారు. నవబంర్ 1న ఆంధ్ర రాష్ట అవతరణ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అమరజీవికి నివాళి

గాలివీడు : దేశానికి చేసిన సేవలలో శ్రీ పొట్టి శ్రీరాములు సేవలు మరవలేనివని ఎంపీడీఓ శేఖర్‌నాయక్ తెలిపారు. బుధవారం శ్రీ పోట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు.

లక్కిరెడ్డిపల్లి: మండల విద్యావనరుల కేంద్రం లక్కిరెడ్డిపల్లెలో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి చక్రేనాయక్ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మండల అభివృద్ధి అధికారి వెంకటరామిరెడ్డి, ఏపీయుఎస్ జిల్లా అధ్యక్షులు ఎం నరసింహులు, ఎంఆర్‌పీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



సిద్దవటం: జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం చేస్తున్న అడిషనల్ కమాండెంటు



పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్యులు

రైల్వేకోడూరు అర్బన్ : రైల్వేకోడూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గునిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర ఆవతరణ దినోత్సవం నిర్వహించారు. బుధవారం స్థానిక పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి పాలాబిషేకం నిర్వహించి పూలమాలలతో ఘనంగా నివాలర్పించారు. చలపాటి హరినాద్, కేవీవీ సత్యనారాయణ గుప్త, మేడా వెంకటసుబ్బయ్య, పార్ధసారది, వాసవిక్లబ్ అధ్యక్షులు సుమన్‌కుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.

చిట్వేలి: మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ చిట్వేలిశాఖ ఆధ్వర్యంలో నక్కలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సర్పంచ్ చంద్రమోహన్ నాయుడు హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

నేడు పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

గాలివీడు: మండలంలోని గోరాన్‌చెరువు గ్రామంలోని గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, పాల డైరీలను గురువారం కలెక్టర్ గిరీషా పీఎస్, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు ఎంపీడీఓ శేఖర్‌నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గాలివీడు సచివాలయం పరిధిలోని రైతు భరోసా కేంద్రం, నూలివీడు రైతు గోడౌన్‌ను , పందికుంట సచివాలయంను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, మండలాధికారులు, నాయకులు ప్రారంభోత్సవ కార్యక్రమాలకు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

చిన్నమండెం: స్థానిక మండల పరిషత్ సభా భవనంలో ఈ నెల 3న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ దివ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. మండలాధ్యక్షురాలు సుధామాధురి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు తమ ప్రగతి నివేదికలతో తప్పక హాజరుకావాలని సూచించారు.

ఘనంగా అమృత కలశ యాత్ర

నందలూరు (రాజంపేట): ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం సమైక్య భారత్ అమృత కలశ యాత్ర, ర్యాలీ ఘనంగా నిర్వహించారు. రాజంపేట అదనపు జడ్జీ పసుపులేటి శివశంకర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవిత చరిత్రను, ఆ నాటి దేశ నాయకుల దేశభక్తిని విద్యార్థులకు వివరించి ఉత్తేజపరిచారు. ఏఎస్ఐ శంకర్ నాయక్ , ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పెద్దిరెడ్డి నీలవేణి మాట్లాడారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, అమృత కలశ యాత్రలో పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పోటీతత్వం ముఖ్యం



జెబను ప్రశంసా పత్రంతో అభినందిస్తున్న హెచ్‌ఎం జయలక్ష్మీ

రాజంపేట టౌన్: విద్యార్థులు పోటీతత్వాన్ని అలవరుచుకోవాలని జెడ్పీ బాలికోన్నత పాఠశాల హెచ్ఎం జయలక్ష్మీ తెలిపారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఇటీవల జిల్లాస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో బాలికోన్నత పాఠశాలకు చెందిన టెన్త్ విద్యార్థిని ఎస్‌కే.జైబ ప్రథమబహుమతి సాధించి, అధికారుల చేతుల మీదుగా రూ.5 వేలు నగదు ప్రోత్సాహకాన్ని అందుకుంది. ఈసందర్భంగా బుధవారం హెచ్‌ఎం జైబకు ప్రసంశా పత్రాన్ని అందచేసి అభినందించారు. ఈకార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయురాలు మెంటా అమల తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపిక



రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినితో పీడీ, హెచ్‌ఎం

చిట్వేలి: నాగవరం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని టి.డిల్లీ ప్రసన్న రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైనట్లు బుధవారం ఫిజికల్ డైరెక్టర్ ప్రమీల తెలియజేశారు. జిల్లాస్థాయిలో త్రోబాల్ పోటీలో అండర్-14 విభాగంలో పాల్గొన్న ప్రసన్న రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ ఎంపికపట్ల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ఉపాధ్యాయ బృందం హర్షం ప్రకటించారు.

పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయండి

ఆర్అండ్‌బీ జిల్లా అధికారులకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆదేశం



ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ భవనాల మ్యాపును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటిటౌన్ : నియోజక వర్గ పరిధిలో పెండింగ్‌లో ఉన్న రహదారుల పనులను త్వరతగతిన పూర్తి చేయాలని ఆర్అండ్‌బీ జిల్లా అధికారులకు వైఎస్సార్ సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. బుధవారం తన కార్యాలయంలో అర్అండ్‌బీ అధికారులతో నియోజక వర్గ పరిధిలో ఉన్న రహదారుల అభివృద్ధి పనులు, భవనాల నిర్మాణాల అభివృద్ధి పనులు, క్రికెట్ స్టేడియం నిర్మాణాలపై ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఠాణా నుంచి సుండుపల్లె రోడ్డులో ఉన్న శ్రీ ఆంజనేయస్వామి ఆలయ వరకు నాలుగు రోడ్ల విస్తరణ పనులలో వేగం పెంచి త్వరతగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే 40 ఎకరాల విస్తీరణంలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ భవనాల పనుల మ్యాప్‌ను పరిశీలించి పనులు త్వరగా ప్రారంభించాలని సూచనలు చేశారు. గాలివీడు పట్టణంలో నాలుగు రోడ్ల విస్తరణ పనులు, డ్రైనేజీ పనులు, వీధి లైట్లు నిర్మాణాల కోసం నిధుల ఏర్పాటుపై చర్చించారు. క్రికెట్ స్టేడియం నిర్మాణాలలో భాగంగా రహదారి, గ్యాలరీ, డ్రైనేజీ, నిర్మాణాలకు ఎస్టిమేట్ల సిద్ధం తయారు చేయాలని చెప్పారు. బాస్కెట్ బాల్, వాలీబాల్, కబడ్డీ నిర్మాణాల కోర్టులకు కూడా ఎస్టిమేట్లు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఏపీ స్టేట్ సివిల్ సప్లైడైరెక్టర్ సోలు సుబ్బారెడ్డి,ఆర్అండ్‌బీడిఈ వెంకటసుబ్బయ్య, ఏఈ గిరీశ్వరావు, యూసుఫ్ పాల్గొన్నారు.

బీఎల్‌ఓల పరిధిలో ఓటరు లిస్టు



సమావేశంలో మాట్లాడుతున్న కోడూరు ఎన్నికల అధికారి మల్లికార్జున రెడ్డి

రైల్వేకోడూరు అర్బన్: ఓటరు లిస్టు గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్ వద్ద అందుబాటులో ఉంటుందని కోడూరు ఎన్నికల అధికారి మల్లికార్జునరెడ్డి బుధవారం తెలిపారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో నిర్వహించిన అన్ని పార్టీల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబర్ 9 వ తేదీ సాయంత్రం 7 గంటలలోపు ఓటరు లిస్టులో సమస్యలు ఉంటే లిఖిత పూర్వకంగా అందజేయాలన్నారు. అలాగే ఓటరు లిస్ట్‌లో ఏవైనా ఫిర్యాదులు, అభ్యంతరాలు ఉన్నా అధికారులకు తెలియజేయాలన్నారు. అలాగే ఫారం 6,7,8 ద్వారా ఫిర్యాదులు అందజేయాల్సిందిగా కోరారు. నవంబర్ 4,5 తేదీల్లో ప్రతి పోలింగ్ స్టేషన్‌లో బూత్‌లెవల్ ఆఫీసర్లు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డీఏఏబీ ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, సిహెచ్.రమేష్, ఎలక్షన్ డిటీ సిద్దేశ్వరరావు, డిప్యూటీ డీటీ అమరేశ్వరి, సోమశేఖర్, నాగేంద్ర, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వైద్యం అందించడమే లక్ష్యం



వైద్యసేవల గురించి అడిగి తెలుసుకుంటున్న వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి

రైల్వేకోడూరు : గ్రామాల్లోని పేద ప్రజలకు వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం అని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని రాఘవరాజుపురంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి హాజరై ఆరోగ్య సమస్యలు, వైద్యులు అందిస్తున్న సేవలు వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. జెట్పీటీసీ రత్నమ్మ, రమణ, మాజీ ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, స్థానిక నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, మల్లు క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.

పశు విజ్ఞాన బడిని సద్వినియోగం చేసుకోండి



పాడి పశువులకు వైద్య సేవలను అందిస్తున్న డిప్యూటీ డైరెక్టర్ మాలకొండయ్య, పశువైద్యాధికారులు

రామాపురం : పశు విజ్ఞాన బడిని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డైరెక్టర్ (ఏహెచ్) మాలకొండయ్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కల్పనాయినిచెరువు గ్రామంలోని మూగిరెడ్డిగారిపల్లెలో పశు విజ్ఞాన బడి కార్యక్రమంలో మాట్లాడుతూ పశువులు పట్ల జాగ్రత్తలు , మెలుకువలను రైతు సోదరులకు తెలియజేశారు. ప్రస్తుతం పశు సంవర్ధకశాఖలో అమలులో ఉన్నటువంటి నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ గురించి వివరించారు. రైతు భరోసా కేంద్రంలో పశువైద్య సహాయకులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, సేవలను సద్వినియోగం చేసుకోవాలని, పశువులకు తప్పకుండా డివార్మింగ్ మందులను త్రాగించాలన్నారు. పశు విజ్ఞాన బడి కార్యక్రమంలో 34 ఆవులు, 12 ఏనుములు, 240 గొర్రెలు, మేకలకు వైద్యం అందించి పలు సలహాలు, సూచనలు అందించారు. అనంతరం కల్పనాయినిచెరువు రైతు భరోసా కేంద్రాన్ని, గువ్వలచెరువు పశువైద్యశాలను పరిశీలించారు. కార్యక్రమంలో పశువైద్యులు విష్ణువర్ధన్‌రెడ్డి, పశు సంవర్ధక శాఖ సహాయకులు, పాడి రైతులు పాల్గొన్నారు.

అంగన్వాడీల బలోపేతంపై దృష్టి

రాజంపేట ఎమ్మెల్యే మేడామల్లికార్జునరెడ్డి

రాజంపేట: రాష్ట్రంలో అంగన్వాడీల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. ఇటీవల నియమితులైన అంగన్వాడీలకు బుధవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో మేడా నియామకపత్రాలను అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల లక్ష్యాలను అధిగమించేలా ఐసీడీఎస్ సిబ్బంది సమిష్టి కృషిచేయాలన్నారు. వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనరు కృష్ణారావు యాదవ్, జడ్పీటీసీ దాసరి పెంచలయ్య, రూరల్ అధ్యక్షుడు బొల్లినేనిరామ్మోహన్‌నాయుడు, పట్టణజెసీఎస్ కన్వీనరు వడ్డెరమణ, పురపాలక కౌన్సిలర్లు పసుపులేటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎంను చేసుకుందాం

ఎమ్మెల్యే మేడా, జెడ్పీచైర్మన్ ఆకేపాటి



జేసీఎస్ కన్వీనర్‌లకు జగనే ఎందుకు కావాలి బ్యాగు కిట్టును అందజేస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి

సిద్దవటం: చంద్రబాబునాయుడు గతంలో 600 హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి ఒక్కటీ అమలు చేయలేదని.. ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తుండటంతో మళ్లీ హామీలు గుప్పిస్తున్నారని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి విమర్శించారు. అవన్నీ బాబు నాటకాలని మండిపడ్డారు. «ఆపుబాబు నీనాటకం జగనే మనమ్మకం» అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైఎస్ఆర్‌సీపీ నాయకులకు, కార్యకర్తలకు వారు సూచించారు. సిద్దవటం మండలంలోని భాకరాపేట గ్రామ సమీపంలోని ఏపీఎస్పీ 11వ బెటాలియన్ కళ్యాణ మండపంలో బుధవారం సాయంత్రం «ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే» కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ప్రజలు చెప్పిన విషయాలను గుర్తించుకొని ముఖ్యమంత్రి అయిన తరువాత వాటిని అమలు చేశారన్నారు. రాజంపేట నియోజక వర్గంలో అమ్మ ఒడికింద 35,659 మంది తల్లులకు రూ. 141 కోట్లు, వైఎస్ఆర్ చేయూత ద్వారా 1536 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రూ.73 కోట్లు, వైఎస్సార్ పెన్షన్ ద్వారా 44,950 మంది లబ్ధిదారులకు రూ. 414 కోట్లు, వైఎస్ఆర్ ఆసరా ద్వారా 38,446 మందికి రూ.108 కోట్లు, వైఎస్ఆర్ రైతు భరోసా ద్వారా 33004 మందికి రూ. 160 కోట్లు ఇలా మరిన్ని రాజంపేట నియోజక వర్గానికి రూ. 1215 కోట్లు నాలుగున్నర సంవత్సర కాలనికే ఖర్చు చేశారన్నారు. ఇంత మంచి పాలన ఇస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తప్పకుండా మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని ఆయన అన్నారు. పేదల ఆరోగ్యం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారన్నారు. నాడు-నేడు కింద పాఠశాలలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. అనంతరం జగనే ఎందుకు కావాలంటే సంబంధించిన కరపత్రాల బ్యాగును వారు మండల జేసీఎస్ కన్వీనర్‌లకు అందజేశారు. జెడ్పీటీసీ శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, రైతు విభాగం మండల కన్వీనర్ పల్లిసుబ్బరామిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏకుల రాజేశ్వరిరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీన ర్ రాజశేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దీపం లక్ష్మిదేవి, మాజీ చైర్మన్‌లు జవహర్ బాష, సంజీవరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్‌నూర్, పార్టీ నాయకులు కె.వి. సుబ్బయ్య, నిమ్మకాయల ప్రసాద్‌రెడ్డి, నరసింహారెడ్డి, ప్రతాప్, శివరామిరెడ్డి, మల్లు వెంకటసుబ్బారెడ్డి, గోపాలస్వామి, కె.వి. సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు చేపూరి ఓబయ్య, జానకిరామయ్య, ఈశ్వర్‌రెడ్డి, శ్రీకాంత్, ఎంటీసీలు, వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు, గృహ సారధులు, సచివాలయాల కన్వీనర్‌లు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

నేడు జగనన్నే ఎందుకు కావాలంటే

నందలూరు (రాజంపేట) : మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ అరవపల్లి గ్రౌండ్ సమీపంలోని షాదీఖానాలో గురువారం మధ్యాహ్నం 2.30 గంటలకు «ఆంధ్రప్రదేశ్‌కి జగనన్నే ఎందుకు» కావాలంటే కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి పాల్గొననున్నట్లు వారు తెలిపారు. పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, జేసీఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారథులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి కోరారు.

రాజంపేట రైల్వేస్టేషన్‌కు మహర్దశ

- ఆధునికీకరణకు తొలి అడుగులు
- పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు
- సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకోనున్న రైల్వేస్టేషన్



రైల్వేస్టేషన్ ముఖ ద్వారం నమూన

రాజంపేట టౌన్: రాజంపేట రైల్వే స్టేషన్‌కు మహర్దశ పట్టనుంది. అమృత్ భారత్ స్టేషన్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం దేశంలోని అనేక రైల్వేస్టేషన్లను ఆధునీకరిస్తుంది. అందులో భాగంగా రాజంపేట రైల్వేస్టేషన్‌ను కూడా ఎంపిక చేసింది. ఇక్కడి రైల్వేస్టేషన్ ఆధునీకరణకు సంబంధించి ఇంజనీరింగ్ అధికారులు డిజైన్‌లు కూడా సిద్ధం చేసి పంపారు. ఆధునుకీకరరణ పనుల ప్రారంభానికి బుధవారం తొలి అడుగు పడింది. అందులో భాగంగా రైల్వేస్టేషన్ ఆవరణలో అడ్డంకిగా ఉన్న చెట్లను తొలగించారు. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. రైల్వేస్టేషన్ ఆధునీకరణ కోసం రైల్వేశాఖ రూ.2.75 కోట్లు మంజూరు చేసింది. ఇందులో పుల్లంపేట రైల్వేస్టేషన్‌లో రూ.50 లక్షలతో నీటి ట్యాంకును నిర్మించనున్నారు. మిగిలిన రూ.2.25 కోట్లలో కోటి ఇరవైఐదు లక్షలతో రైల్వేస్టేషన్ ముఖద్వారం, టికెట్ బుకింగ్ కార్యాలయం ముందు భాగం (ఎలివేషన్)ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దనున్నారు. మరో కోటి రూపాయిలతో రైల్వేస్టేషన్ ప్రాంగణంలోనే ఉన్న క్వార్టర్స్ వద్ద వీఐపీల కోసం రెస్ట్ హౌస్‌ను నిర్మించనున్నారు. కాగా పెద్ద నగరాల్లోని ఎయిర్‌పోర్టులను పోలి ఉండే విధంగా రైల్వేస్టేషన్‌ను తీర్చిదిద్దేలా ఇంజనీరింగ్ అధికారులు డిజైన్‌ను రూపొందించడం విశేషం.



రైల్వేస్టేషన్‌లో పార్కింగ్ (ఊహా చిత్రం)